# బలాత్కారం

అందవిల్లి కొండలరావు

ఆమె రొప్పుతూ రోజుతూ ఆరోడ్డు మీద పరుగెత్తుతూ వస్తూంది. ఆమె వెంట ఓ వ్యక్తి పరుగు లాంటి నడకతో వేగంగా వస్తున్నాడు.

"ఏయ్. పిల్లా. ఆగు!" అంటూ అతడు వేగంగా వచ్చి ఆమెచేతిని పట్టుకున్నాడు.

"ఒదులు నన్నొదులు"! అంటూ ఆ యువతి గింజుకొంటూ అతని చేతినుండి తప్పించుకొని పరుగెత్త సాగింది.

అతడు కూడ పరుగెత్తి ఆమెను తిరిగి పట్టు కున్నాడు. "రా. ఎటు పారిపోతావ్? నన్ను తప్పించు కొని ఎలా వెళ్ల గలవ్. ఎక్కడికి పోయినా నిన్ను వదల్ను!"

అతడు వికటంగా నవ్వుతూ ఆ అందమైన యువతి చేతిని గట్టిగా పట్టుకున్నాడు!

"నేను రాను నీకు పుణ్యం వుంటుంది. నన్ను విడిచి పెట్టు" అంటూ ఆమె గింజుకొంటూ అతని చేతినుండి తన చేతిని విడిపించుకో సాగింది. కాని అతడు తన వుడుం పట్టుతో ఆమె చేతిని గట్టిగా పట్టుకొని "రా"! అంటూ బలాత్కారంగా లాక్కు పోతున్నాడు "హెల్ప్. హెల్ప్" అంటూ ఆ యువతి అరిచింది.

అంతవరకూ కాస్త దూరం నుంచి ఆ దృశ్యం చూస్తున్న హెడ్ కానిస్టేబుల్ రహీం లాఠీ వూపు కొంటూ పరుగెత్తుకొని వచ్చాడు వాళ్ళ దగ్గరికి.

"ఛోడ్‌దో.ఛోడ్‌దో! ఎందుకామెను బలాత్కారంగా లాక్కు పోతున్నావ్. విడువు" అన్నాడు రహీమ్ గద్దిస్తూ ఆ వ్యక్తితో.

"నేను విడిచి పెట్టను. దొరక్క దొరక్క ఈ రోజు నాకీ ఛాన్సు దొరికితే ఎందుకు విడుస్తాను. ఈమె రక్తం కళ్ళ జూడందే నేను విడిచేది లేదు!"



అంటూ అతడు ఆమెను లాక్కు పోతున్నాడు.

"ఏయ్! ఆగు నన్నెవరనుకున్నావ్. నేను హెడ్ కానిస్టేబుల్ రహీమ్‌ని. నన్ను కాదని ఆమెను తీసికెళ్ళి పోవడానికి నీకెంత ధైర్యం! పదండి స్టేషనుకి" అంటూ రహీమ్ బలాత్కారంగా ఆ యిద్దర్నీ పోలీసు స్టేషనుకి లాక్కు పోయాడు.

*   *   *

"గుడ్‌మార్నింగ్ సర్! రెండ్రోజుల్నుంచి నేను ఏ కేసులూ పట్టుకోలేదని కోప్పడ్డారు. ఇదిగో యిప్పుడు చూడండి సార్!

పబ్లిక్ రోడ్డు మీద నా ఎదురుగానే ఓ అమ్మాయిని బలాత్కారం చేయబూనిన ఓ వ్యక్తిని, ఆ అమ్మాయినీ కూడా తీసుకొని వచ్చాను!"

గర్వంగా లోపలికొస్తూ యస్.ఐ. కోదండ రెడ్డికి నమస్కారం (సెల్యూట్) చేస్తూ చెప్పాడు రహీమ్.

"గుడ్. ఏరీ వాళ్లు? " అన్నాడు యస్.ఐ. రహీమ్ ఓ గదిలోకి వెళ్లి అక్కడ కూర్చున్న ఆమెను అతణ్ణి యస్.ఐ. దగ్గరికి తీసుకొని వచ్చాడు.!

ఆ వ్యక్తి చూసి యస్.ఐ. ఆశ్చర్యంతో "నువ్వా!" అని అడిగాడు.

"ఆ నేనే! మరి నువ్విక్కడ?"

ఆ వ్యక్తి కూడా యస్.ఐ.ని చూసి ఆశ్చర్యంగా అడిగాడు.

"కన బడ్డంలా నా వేషం! నేను యస్.ఐ.గా ఈ వూరొచ్చి ఓ నెల రోజులే అయింది. కూర్చో. కూర్చోమ్మా"! అంటూ అతడు ఆ యిద్దరికీ తన కెదురుగా వున్న కుర్చీలు చూపించాడు. ఆ వ్యక్తి హుందాగా వెళ్లి ఓ కుర్చీలో కూర్చున్నాడు. ఆ అమ్మాయి బెరుగ్గా వెళ్ళి సంకోచిస్తూ ఓ కుర్చీలో కూర్చుంది. రహీమ్ యస్.ఐ. వ్యవహారానికి ఆశ్చర్య పోతూ నిల్చొని వున్నాడు అలాగే!.

"ఊ ఇప్పుడు చెప్పు! నువ్వీ వూర్లోనే వున్నావా గోపాలావ్. ఏం చేస్తున్నావ్? ఈ అమ్మాయి యెవరు. నీకే మౌతుంది?"

"పేషెంట్! నేనీవూర్లో డాక్టరుగా ప్రాక్టీసు చేస్తున్నాను. ఈ అమ్మాయికి తరుచుగా తలనొప్పి వస్తుందని పరీక్షించమని చెప్పి ఆమె ఫాదరు వెళ్ళి పోయాడు. ఈ మెకు యింజక్షను అంటే భయంట!

నేనెక్కడ యింజక్షను యిస్తానో భయంతో నాతో చెప్పకుండా పారి పోతుంటే తీసుకొద్దామని నేను కూడ ఆమె వెనుకనే వెంబడించి వచ్చాను.!

మధ్యలో కలుగ జేసుకొని మీ కానిస్టేబుల్ నన్నిక్కడకు తీసుకు వచ్చాడు ఈ అమ్మాయితో సహా! నేనిమెను దురుద్దేశంతో బలాత్కరించడం లేదు. ఆసుపత్రికి తీసుకు వెళ్దామనే ఈమెను వెంబడించాను. అంతే.!

యస్.ఐ. కోదండ రెడ్డి విరగబడి నవ్వాడు.

'ఏమ్మా వీడు చెప్పిందంతా నిజమేనా? మేమిద్దరం ఫ్రెండ్సుం. చిన్నప్పుడు ఒకే స్కూల్లో చదువుకున్నాంలే. ఫర్వాలేదు. చెప్పు!'' సాంత్వనగా అడిగాడు యస్.ఐ.

''నిజమేనండి. డాక్టరుగారు చెప్పిందంతా నిజం''! అన్నది ఆ అమ్మాయి.

''చూడమ్మా! రోగికి ఇంజక్షను యివ్వడం డాక్టరు ధర్మం. ఇంజక్షను యిస్తేగాని రోగం తగ్గదు! ఇంజక్షను (చేస్తుంటే)కి, భయపడితే ఎలా? పద నేను కూడ నీతో ఆసుపత్రికి వచ్చి దగ్గరుండి మా వాడి చేత మెల్లగానే, యింజక్షను యిప్పిస్తాలే! గోపాలావ్. ఆశ్చర్యం! మా రహీమ్‌కూడ ఈవూరుకొచ్చి వారం రోజులే అయింది.అందువల్ల నిన్ను గుర్తించ లేకపోయాడు. ఏమీ అనుకోకు''! అన్నాడు యస్.ఐ.

''మొత్తానికి మనిద్దరం దేశ (ప్రజా) సేవకులయ్యాం అనుకున్నట్టుగానే! పద మా ఆసుపత్రికి నిన్ను కూడా పరీక్షించాలి''! అన్నాడు డాక్టర్ గోపాలావ్ గంభీరంగా.

''కొంపదీసి నాక్కూడా యింజక్షను ఇస్తావేంటి అమ్మోయ్! నాకు భయం.

నేను రాను''! అని యస్.ఐ. కోదండ రెడ్డి భయం నటిస్తూ చెప్పేసరికి ఆ అమ్మాయి, డాక్టరు, రహీమ్ ఫకాల్న నవ్వారు.

యస్.ఐ.కోదండరెడ్డి వాళ్ళ నవ్వుల్లో తానుకూడా శృతి కల్పాడు.

*





పొగతాగేవారూ, గాయకులూ, వక్తలూ, వీరికోసం

కూలెక్స్®

ఔషధీయు క్తమైన దగ్గు బిళ్ళలు

గొంతులోని అసౌకర్యాన్ని సొమ్మపరుస్తుంది. చల్లగా ఉండే అనుభూతినిస్తుంది.


పదిగల ప్యాక్‌లోనూ, క్యాండీ ప్యాక్‌లోనూ దొరుకుతుంది.

భారతదేశంలో తయారుచేసేవారు:

మెహతా యునానీ ఫార్మసీ & కంపెనీ
అమృతమంథన్ హవుస్, సదర్, రాజ్‌కోట్-360 001.

ఆంధ్ర ప్రదేశ్‌లో విక్రేతలు:
శక్తి మార్కెటర్స్
4-5-12 దడువుల వారి వీధి
శర్రపేట, అనకాపల్లి-531 001.





"తరతరాలుగా మా కుటుంబంలో అందరం అయొడెక్స్‌నే నమ్ముకున్నాం..." అంటున్నారు గుమ్మడి.

నొప్పా? బెణికిందా? కండరాలు పట్టాయా? కీళ్ళు పట్టాయా? వీటన్నిటినీ నయం చేసేది అయొడెక్స్. నొప్పిని తగ్గించడం అన్నది అయొడెక్స్ యొక్క లక్షణం. అయొడెక్స్‌ని రుద్దుతుండగానే నొప్పి నుంచి ఉపశమనం కలుగుతుంది. లోపల, రుగ్మతగల పొరలు నయం కావడానికి మందంతా లోపలికి చొచ్చుకు పోయేందుకు అయొడెక్స్‌ని బాగా రుద్దండి. బాధ తగ్గినా కూడా అదే విధంగా అయొడెక్స్‌ని పదేపదే రాస్తూ వుండండి.

| | అయొడెక్స్ |
|---|---|
| ధాతువు (లోపలి పొర) దెబ్బతినడం | ✓ |
| నొప్పులు | ✓ |
| బెణకడం | ✓ |
| కీళ్ళు పట్టడం | ✓ |
| కండరాలు పట్టడం | ✓ |
| నడుం నొప్పి | ✓ |

అయొడెక్స్®




మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

ELL-1568